


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం / 09 మే / 2025 / పేజీలు 04

# ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


## టాస్క్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**మంచిర్యాల,మే08, సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టాస్క్ శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టాస్క్ అధికారి సాయికుమార్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ మొదటి విడతలో ఎంపికైన 40 మంది నిరుద్యోగ యువతకు శిక్షణలో భాగంగా సి, సీ++, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎ&ఆర్), ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు శిక్షణలో పొందిన అనుభవంతో అందివచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ

### ఇండ్ల జాబితాలో అర్హత గల

### లబ్ధిదారులు మాత్రమే ఉండాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
నిరుపేదలకు ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హత గల లబ్ధిదారుల పేర్లు మాత్రమే ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ పట్టణంలో 5వ వార్డు పరిధిలో గల బజార్ వాడి లోని ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు గల దరఖాస్తుదారురాలు సాహెరా బేగం ఇంటిని సందర్శించి దరఖాస్తుదారు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హత గల లబ్ధిదారులకు సొంత ఇంటి స్థలం కలిగి ఉండాలని, నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. లబ్ధిదారులు తమ ఇండ్లను తామే నిర్మించుకోవాలని, పనులు పూర్తయిన ప్రకారంగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రూపొందుతున్న అర్హుల జాబితాలో అర్హత కలిగిన వారి పేర్లు మాత్రమే ఉండాలని, వివరాలు ఉండకూడదని పరిశీలన అధికారి రాజ్ కుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

**ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో**

## భద్రత ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం

**- అన్ని శాఖల సమన్వయంతో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అధ్యక్షతన రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లా పరిధిలోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, ప్రధానమైన ఇండస్ట్రియల్ సంస్థల అధికారులు, భద్రతాధికారులు,రామగుండం కమిషనరేట్ పరిధిలోని డిసిపిలు ,ఏసిపిలతో భద్రతా పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగితా...2లో

**లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కొరకు**

## దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
సెటిల్మెంట్, భూరికార్డుల కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ సర్వే ఆదేశాల ప్రకారం



లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు అర్హత గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మీ-సేవ కేంద్రాల ద్వారా ఈ నెల 17వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో 50 రోజుల శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇంటర్మీడియట్లో గణితంలో 60 శాతం మార్కులు సాధించినవారు, ఐ.టి.ఐ. / డ్రాఫ్ట్ మెన్ (సివిల్) / డిప్లొమా (సివిల్) / బి.టెక్ (సివిల్) సమాన అర్హత గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఓ.సి. అభ్యర్థులు 10 వేల రూపాయలు, బి.సి. అభ్యర్థులు 5 వేల రూపాయలు, ఎస్.సి. / ఎస్.టి. అభ్యర్థులు 2 వేల 500 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని, వివరాలకు 9676993237, 9848163493 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్



**కడెం,మే 8, సూర్య మేజర్ న్యూస్ :**
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచుల కొరత లేదని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. గురువారం కడెం మండలంలోని లింగాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు, అనంతరం మండల కేంద్రంలోని గన్ని గోదామును పరిశీలించి మాట్లాడారు, కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యాన్ని మాయిచ్చర్ వచ్చిన వెంటనే తూకం వేసి ధాన్యం తరలింపు చేపట్టాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం సుధాకర్, డిసిఓ పల్లె పాపయ్య,అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి శ్రీనివాస్,ఎమ్మార్వో ప్రభాకర్,ఆర్ఐ శారద పలువురు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**లక్సెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అదేశించారు. గురువారం మండలంలోని ఇటిక్యాల, కొత్తూరు, నెల్కి వెంకటాపూర్, మోదెల, చందారం, దౌడెపల్లి, పాత కొమ్ముగూడెం, కొత్త కొమ్ముగూడెం, గంపలపల్లి, తిమ్మాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు రూ. 500 అదనపు బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు.



( మిగితా...2లో )

## అరెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్**


**ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 08, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వం భూ సమస్యల పరిష్కార కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు.గురువారం జిల్లాలో పైలెట్ మండలంగా ఎంపికైన పెంచికల్ పేట మండలం పోట పల్లి కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సును సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలు ఉన్న రైతులు నిర్ణీత నమూనాలు దరఖాస్తులను సమర్పించాలని, ఈ దరఖాస్తుల వివరాలను నమోదు చేసుకుని తక్షణమే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే గ్రామాలలో 2 రోజుల ముందు నమూనా దరఖాస్తులను పంపిణీ చేస్తామని, ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కవిత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



### నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం కోసమే

# రాజీవ్ యువవికాసం - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హులకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో రెవెన్యూ ప్రత్యేక ఉప పాలనాధికారి డి.చంద్రకళ, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి జనార్ధన్లతో కలిసి రాజీవ్ యువ వికాసం అక్షరాస్యత (నిల్ఫ్), ఎస్.ఎస్.సి. ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన నిరుద్యోగ అభ్యర్ధులకు ఆర్థిక రుణ సదుపాయం కల్పించి ఉ పాధి పొందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అక్షరాస్యత కార్యక్రమంలో జిల్లాలోని కాసిపేట మండలాన్ని ఎంపిక చేసుకొని 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇదే స్ఫూర్తితో మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిద్దేందుకు అధికారులు




సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇటీవల విడుదలైన ఎస్.ఎస్.సి. వార్షిక పరీక్షా ఫలితాలలో జిల్లా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని, మున్ముందు మరింత ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో

# భద్రత ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం

### - అన్ని శాఖల సమన్వయంతో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మొదటి పేజీ తరువాయి...**
ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు ప్రధాన మైన సంస్థల ప్రాంతాల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ రక్షణ వ్యవస్థ,భద్రతా వ్యవస్థను కట్టదిట్టం




చేయాలని అధికారులను పోలీస్ కమీషనర్ ఆదేశించారు.రామగుండం కమీషనరేట్ ప్రాంత రక్షణ పరంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అన్ని శాఖల యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ,ఇండస్ట్రీయల్ సంస్థల వద్ద భద్రతను పెంచాలని, అత్యవసర సర్వీసులు అందించే విభాగాల ఉద్యోగులు, అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ,సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా, పర్యవేక్షణ చేపట్టాలని,సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేయడానికి చర్యలు అన్ని భద్రత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమీషనరేట్ పరిధిలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్, పెద్దపెల్లి డిసిపి కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, సుధేష్ జంకర్ సి ఐ ఎస్ ఏ /ఏసి. సర్వర్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్,రాజు, డిప్యూటి కమాడెంట్ చందన్ కుమార్ సమత, ఎన్టిపిసి ఈడి. లలిత్ కుమార్ ,ఆర్ జి వన్ జీఎం, రాముడు జిఎం. ఆర్ జి -2, ఎం సుదర్శన్ రావు ఆర్ జి త్రీ జి ఎం, ఎం శ్రీనివాస్ జి ఎం శ్రీరాంపూర్, ఉదయ్ ఆర్ ఎఫ్ సి ఎల్ సి జి ఎం., సోమనాథ్ సంక డిజిఎం హెచ్ఆర్ ఎన్ టి పి సి, భగవాన్ రెడ్డి మంచిర్యాల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, అనిల్ కుమార్ పెద్దపల్లి డిస్టిక్ ఫైర్ ఆఫీసర్,బి. రాంబాబు ఏ ఈ ఈ పార్వతీ పంప్ హౌస్, రాకేష్ రెడ్డి, హెపిసిఎల్. రామగుండం రవి రాజ్, ఐఓసీఎల్ రామగుండం, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపి.ఎం. రమేష్ మంచిర్యాల ఐఎఫ్ఎస్సి ,జైపూర్ ఏసిపి. ఆర్ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, సిఐఎఫ్,సిఆర్పిఎఫ్.అధికారులు,సింగరేణి ఎన్ టి పి సి,ఆర్ఎఫ్సిఎల్,తదితర సంస్థల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలి
### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్


**ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 08, సూర్య మేజర్ న్యూస్ :**
రైతు సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఏర్పాటు




చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు త్వరగా తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. గురువారం జిల్లాలోని కౌటాల మండలం సాండ్ గాం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియ, రిజిస్టర్ నిర్వహణ, తూకం యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ఈ గ్రామలో రైతులు తమకు జారీ చేయబడిన టోకెన్ల ప్రకారం క్రమ పద్ధతిలో ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తూకం వేయబడిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం ట్యాగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాలనుండి తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలని, తూకంలో కోత లేకుండా చూడాలని తెలిపారు. అకాల వర్షాలు, ఎండ తీవ్రత ఉన్న దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, గోనె సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ధాన్యంలో తాలు, దుమ్ము లేకుండా నిబంధనల ప్రకారం తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ పౌరసరఫరాల శాఖ అధికారి సాదిక్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, ఐ.కె.పి. ఏ. పి. ఎం. ముక్తేశ్వర్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన్ పల్లి అడవుల్లో ఈజీఎస్ పనులను పరిశీలించిన ఎఫ్ఆర్ఓ

**జన్నారం, మే 08, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం అటవీ డివిజన్ ఇందన పల్లి నార్త్ బీట్ లో జరుగుతున్న ఉపాధి పనులను ఇందన్ పల్లి రేంజ్ ఆఫీసర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ 100 రోజుల పనితో కూలీలకు ఎంతగానో ఉపాధి లభిస్తుందని, వీటితో కుటుంబం సంతోషంగా గడపవచ్చన్నారు. పనులను కొలతల ప్రకారంగా చేయాలని లేకుంటే పేమెంట్ లో కోత విధించడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట ఇందన్ పల్లి సెక్షన్ ఆఫీసర్ రవి, బీట్ ఆఫీసర్లు ఉన్నారు.



## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**
వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ సౌకర్యాలు కల్పించడంతో పాటు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లను సమకూర్చాలని అదేశించారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలి. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు రశీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్ లలో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ఎ గ్రేడ్ సాధారణ రకాలను గుర్తించాలి. రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవల కోసం ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. ఈ క్రమంలో పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం అక్రమ రవాణా జరగకుండా సరిహద్దుల వద్ద కట్టుదిట్టమైన చర్యలు
### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 08, సూర్య మేజర్ న్యూస్ :**
రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో ధాన్యం అక్రమ రవాణా జరగకుండా జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అన్నారు. గురువారం జిల్లాలోని సిర్పూర్ - టి మండలం వెంకటరావుపేట గ్రామంలో మహారాష్ట్ర సరిహద్దులో వెంకట్రావుపేట-పొడ్సా వంతెన వద్ద సరిహద్దు చెక్పోస్టును సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహారాష్ట్ర నుండి వరి ధాన్యం జిల్లాలోకి రాకుండా, సన్న బియ్యం అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించే పోలీస్, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని,ధాన్యం అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ పౌరసరఫరాల అధికారి సాధిక్, ఎన్ఫోర్స్మెంట్ డి.టి.శ్రీనివాస్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రభుత్వ నిబంధనలు పాటించని

# వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలి

### - పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లు - పట్టించుకోని ప్రభుత్వ అధికారులు - ప్రతి వార్డులో ఆర్వో వాటర్ ప్లాంట్ లను స్వయంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి -ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ డిమాండ్

**బెల్లంపల్లి, మే 08, సూర్య మేజర్ న్యూస్:**
ఎంసీపీఐయు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, ప్రభుత్వ అనుమతులు పొందకుండా, ఏదేచ్ఛగా తాము ఇష్టారాజ్యంగా బోర్లు వేస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నీటిని అమ్ముకుంటూ, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న, రోగాల బారిన పడేస్తున్న వాటర్ ప్లాంట్ యాజమాన్యాలపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, అనుమతి లేని, నాణ్యత ప్రమాణాలు పాటించని వాటర్ ప్లాంట్లను వెంటనే సీజ్ చేయాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న వాటర్ ప్లాంట్ యాజమాన్యాలపై క్రిమినల్ కేస్ బుక్ చేసి అరెస్టు చేయాలని ఎంసిపిఐయూ పార్టీ డిమాండ్ చేస్తుంది. లేనియెడల జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.



## తల్లిదండ్రులు పిల్లలను ఒప్పించి సమయాన్ని వృధా చేయకుండా అన్ని ఆక్టివిటీస్ నేర్పించాలి

### - సీనియర్ నాయకుడు గాండ్ల సమ్మయ్య

**రామకృష్ణాపూర్, మే 08, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో జుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సింగరేణి వారి సౌజన్యంతో సమ్మర్ క్యాంప్ లో భాగంగా యోగ, కరాటే, సెల్ఫ్ డిఫెన్స్, కలరి, కర్ర సాము శిక్షణ పొందుతున్న పిల్లలను స్థానిక



సీనియర్ నాయకుడు గాండ్ల సమ్మయ్య వచ్చి పిల్లలతో మాట్లాడుతూ.. చాలామంది పిల్లలు ఉదయము లేవకుండా రాత్రి అంతా మొబైల్ తో ఆడుకుంటూ పబ్జి గేమ్స్ ఆడుకుంటూ టీవీలు చూసుకుంటూ సమయాన్ని వేస్ట్ చేస్తున్నారు కానీ మీరందరూ చాలా బాగా శ్రద్ధతో యోగా కరాటే కర్ర సాము కలరి నేర్చుకుంటున్నరు, అందుకే నేను మిమ్మల్ని అభినందించడానికి రావడం జరిగింది అని గాండ్ల సమ్మయ్య పిల్లలను ప్రోత్సహించారు.ప్రతి తల్లిదండ్రులు ఇదేవిధంగా పిల్లలను సమ్మర్ క్యాంపులో జాయిన్ చేపించి వారి మానసిక ఉల్లాసానికి కానీ శరీర దారుధ్యానికి కానీ ఇది ఎంతో దోహదపడుతుందని తల్లిదండ్రులు కూడా పిల్లలను ఒప్పించి సమయాన్ని వృధా చేయకుండా అన్ని ఆక్టివిటీస్ నేర్పించాలి అని, 24 సంవత్సరాలు అనుభవం కలిగినటువంటి మాస్టర్ జులశ్రీనివాస్ ని ప్రత్యేకంగా అభినందించి కలరి,కర్ర సాము గురువుగారైన కేరళ నుండి వచ్చినటువంటి యశ్వంత్ ని కూడా ప్రత్యేకంగా అభినందించారు.

## జన్నారంలో త్వరలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, మే 08, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో త్వరలోనే డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ విషయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయన డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నాడని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం జన్నారం మండలం కలమడుగులో పల్లె దవాఖాన ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి బొజ్జు పటేల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో దవాఖానాలు ఏర్పాటు చేస్తుందన్నారు. మండలంలో ఇప్పటికే 10 సబ్ సెంటర్లు ఉన్నాయని, మరో రెండు మంజూరయ్యాయని, వాటిని సైతం త్వరలో ప్రారంభిస్తామన్నారు. గిరిజన ప్రాంతంలో మరొక సబ్ సెంటర్ ను ఐటిడిఏ పిఓ తో మాట్లాడి మంజూరు చేస్తానన్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని ఎవరు బయట తిరగవద్దని, ఏ పని చేసుకోవాలనుకున్న ఉదయం, సాయంత్రం వేళల్లోనే చూసుకోవాలన్నారు. అదేవిధంగా కలుషితమైన నీటిని తాగి అనారోగ్యానికి గురి కావద్దని, నీటిని పొదుపు చేసుకోవాలన్నారు. ఈ వేసవిలో నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని, ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎలాంటి సమస్య లేదని అన్నారు. ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించే విధంగా చూడాలన్నారు. సబ్ సెంటర్లలో ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించాలన్నారు. అనంతరం కలమడుగు గ్రామంలోని సిరిపెల్లి వీరయ్య కు 19000, శ్రీనివాస్ కు 18000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్ సిబ్బంది ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిఎం అండ్ హెచ్ ఓ రాహుల్ రాజ్, ఆయుష్మాన్ అధికారి అనిల్, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, పిహెచ్సి వైద్యాధికారిణి ఉమాశ్రీ, సబ్ సెంటర్ వైద్యాధికారిని గంగాదేవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి, మామిడిపల్లి ఇందయ్య, ముత్యం సతీష్, కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన

## వైద్యం కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి మే 8, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమర్థవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో వైద్యశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వైద్య



పరికరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం లభ్యం కాక కొందరు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. అంబులెన్సు సేవలు సమయానికి అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న వాహనాల వివరాలు తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వచ్చే రోగులకు తక్షణమే వైద్యం అందాలని, పేదలకు మెరుగైన వైద్యం అందుతోందన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్గించాలన్నారు. వైద్యులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి రాజేందర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకుడు గోపాల్ సింగ్, వైద్యాధికారులు సురేష్, సౌమ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**లోకేశ్వరం మే 8, సూర్య మేజర్ న్యూస్.**

మండల కేంద్రంలోని రైతు వేదిక నందు 37 మంది అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయం అందిస్తూ చెక్కులను పంపిణీ చేసిన ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ఈ, సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధనలో భాగంగా ప్రతి అర్హులైన కుటుంబానికి అండగా నిలిచేందుకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. పథకాలు ఎంతో మంది జీవితాల్లో వెలుగు నింపుతున్నాయని తెలిపారు అలాగే రేవంత్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలు కూడా సరిగ్గా నెరవేర్చడం లేదని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరేవరకు ప్రజల పక్షాన పోరాడుతామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మొతిరాం ఎంపీడీవో రమేష్ మండలం బిజెపి అధ్యక్షుడు సాయన్న మెండే శ్రీధర్ దడిగే భోజన్న లింగన్న చిన్నారావు శంకర్ గౌడ్ మండల సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబధిత అధికారులు, లబ్ధిదారులు , తదితరులు పాల్గొన్నారు.





## భైంసా సీఐ గోపీనాథ్ కు ఘనంగా సన్మానం

**భైంసా టౌన్,మే 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా టౌన్ సీఐ జి.గోపీనాథ్ ఇటీవల రాష్ట్ర స్థాయిలో ప్రఖ్యాతి పొందిన బెస్ట్ పోలీస్ అవార్డు ,జీ టీవీ ‘ తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ 2025 అవార్డు అందుకున్న సందర్భంగా, నేను వ్యక్తిగతంగా ఆత్మీయ సత్కారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రత్యేక సందర్భంలో అంబేద్కర్ సూర్యుడు అనే పుస్తకాన్ని ఆయనకు అందించడం జరిగింది. ఈ పుస్తకం ఆత్మవిశ్వాసం, స్ఫూర్తి, సమానత్వం గురించి అంబేద్కర్ విలువలను ప్రతిబింబిస్తుంది. ఆయన నడిచిన మార్గం నేటి యువతకు మార్గదర్శకం.అలాగే,ఈ సత్కార కార్యక్రమంలో, నా జీవిత సేవా పథంలో ముఖ్యమైన భాగమైన ఆనందిత ఫౌండేషన్ గురించి కూడా గోపీనాథ్‌కి వివరించడం జరిగింది. ఆనందిత ఫౌండేషన్ గత ఐదేళ్లుగా నిరంతరం విద్య, వ్యక్తిత్వ వికాసం, సమాజ సేవలలో ఉత్తమ సేవలు అందిస్తున్న సంగతి గోపీనాథ్‌కి వివరించడం ఎంతో గర్వకారణంగా ఉంది.మా ఫౌండేషన్ అందిస్తున్న పర్సనాలిటీ డెవలప్‌మెంట్, ఉచిత శిక్షణ కార్యక్రమాలు, రక్తదానం సేవలు మరియు పేద విద్యార్థులకు సహాయం వంటి కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు.ఈ సత్కారం కార్యక్రమం ద్వారా, పోలీస్ సేవలు, సామాజిక సేవలు కలిసి సమాజ నిర్మాణంలో ఒక అన్యోన్యతను చూపించాయి. భవిష్యత్తులో భైంసా టౌన్ అభివృద్ధికి మరింత సహకారం అందించాలనిఆశిస్తూ,గోపీనాథ్‌కి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.




### గల్ఫ్‌లో హత్యకు గురైన ప్రేమ్ సాగర్ కుటుంబానికి

## అండగా నిలుస్తాం

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి మే 8, సూర్య మేజర్ న్యూస్.**

ఉపాధి కోసం దుబాయ్‌కు వెళ్లిన నిర్మల్ జిల్లా సోన్ గ్రామానికి చెందిన ప్రేమ్ సాగర్ ఇటీవలి కాలంలో అక్కడ హత్యకు గురవడం తీవ్ర విషాదానికి దారి తీసింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ భరోసా ఇచ్చారు.గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబరులో ప్రేమ్ సాగర్




కుటుంబ సభ్యులు కలెక్టర్‌ను కలిసి తమ బాధను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాధితులను ఓదార్చి, వారికి తగిన ధైర్యం చెప్పారు. ప్రేమ్ సాగర్ హత్య చాలా బాధాకరం. ప్రభుత్వం తరఫున ఎలాంటి సహాయం అవసరమైనా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, పిల్లల విద్య కోసం అన్ని విధాలా తోడుంటామని అని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ప్రేమ్ సాగర్ భార్య ప్రమీల, పిల్లలు, తల్లి లక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్ర ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు స్వదేశ్ పరికిపండ్ల తదితరులు ఉన్నారు.

## నీటి సమస్యను తీర్చిన

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడే శీలా

**గుడిహత్నూర్, మే 8 మేజర్ సూర్య న్యూస్:**

గత కొన్ని నెలలుగా గుడిహత్నూర్ మండల కేంద్రంలోని జవహర్ నగర్ కాలనీ వాసులు తీవ్రమైన నీటి సమస్య ఉందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడే శీలా కు తెలుపగా ఆమె సానుకూలంగా స్పందించి ఇచ్చిన మాట ప్రకారం గురువారం జవహర్ నగర్ లో బోర్ వేసి వారి నీటి కష్టాలను దూరం చేశారు.తీవ్రమైన నీటి సమస్యకు పరిష్కారం లభించడం తో జవహర్ నగర్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆడే శీలా మాట్లాడుతూ గుడిహత్నూర్ గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యమని ఆమె అన్నారు.మండలంలో ఏ సమస్య వచ్చిన బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంకతి రవి, ససానే మాధవ్,నాగనాథ్, మోహితే మారుతీ, చట్ల మహేందర్,కైలాష్ ,మాతంకర్ శంకర్, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం 09 మే 2025



## నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు

**కాగజ్నగర్, మే 8, సూర్య మేజర్ న్యూస్**

కాగజ్నగర్ పట్టణ ఎస్ హెచ్ ఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్ కుమార్ ను కాగజ్నగర్ పట్టణ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా (రిజిస్టర్ నెంబర్ 259. ) కు సంబంధించిన జర్నలిస్టులు బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు





శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో సిఐ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలు కాపాడడానికి ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభం లాంటి జర్నలిస్టులు తమ వంతు కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రజలెవరు సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదని, మట్కా ,ఆన్లైన్ ఆప్, జూదం, పేకాట, కోడిపందాలు, అక్రమంగా గోవులను, ఇసుక,, టేకు కలప, అక్రమ రేషన్ బియ్యం దందా ,అధిక లాభార్జన ధ్యేయంగా అమాయక రైతులను మోసం చేస్తూ నట్టేట ముంచే నిషేధిత నకిలీ విత్తనాలు, గ్లైకోసేట్ గడ్డి మందు, రవాణాను , విక్రయాలను సహించేది లేదని, ముఖ్యంగా యువత గంజాయి, మత్తు పదార్థాలు లాంటి వాటి జోలికి వెళ్ళరాదని, అనుమతి లేని గుడుంబా, నాటు సారాయి, దేశీదారు, తయారు చేయరాదని, విక్రయించరాదని, సేవించరాదని , ,పర్మిట్ లేని రూమ్లలో, బెల్టు షాపుల్లో మద్యం విక్రయించరాదని, పోలీసు వారి అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ధర్నాలు ,రాస్తారోకోలు ,డీజేలు , ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదని ఆయన సూచించారు. ప్రతి ఇంటిలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని , ఇంటికి తాళం వేసి ఊరు వెళ్లే ముందు చుట్టుపక్కల వారికి చెప్పాలని అలాగే పోలీసు వారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని దాని ద్వారా దొంగతనాల నుండి కాపాడుకోగలుగుతారని ఎవరైనా అనుమానితులు కొత్త వ్యక్తులు కనిపించినచో పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సరి అయిన పత్రాలు లేకుండా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా చట్టపరకారం శిక్షార్హులేనని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సుధాకర్ తో పాటు కాగజ్ నగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు రతన్ కుమార్, గౌరవాధ్యక్షులు వడ్నాల వెంకన్న,ప్రధాన కార్యదర్శి ఈర్ల సతీష్, రాజు ,తాజ్ ఖాన్, యూసుఫ్, హర్షద్ అలీ ,హతికుర్ రహమాన్ ,ఫరూక్, సిద్దు ,నిరంజన్, బుద్ధ శీర్ ,ఈర్ల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్. ఎస్. నేత కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు

**కాగజ్ నగర్, మే 8. ,సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలోని వినయ్ గార్డెన్లో చింతగూడ గ్రామానికి చెందిన మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సిర్పూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకుడు లెండుగురే శ్యాంరావు నిర్మల దంపతుల కుమార్తె శివాని – సాయికిరణ్ ల వివాహ వేడుకలో గురువారం పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన కాగజ్ నగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిజిస్టర్ నెంబర్ 259 అధ్యక్షులు రతన్ కుమార్, గౌరవాధ్యక్షులు వడ్నాల వెంకన్న, సెక్రటరీ జనరల్ ఈర్ల సతీష్, శశి కుమార్, తదితరులు పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు.



## అయ్యప్ప ఆలయ అభివృద్ధి కోసం విరాళం

**సోన్, మే 8 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కడ్తాల్ గ్రామంలో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ అభివృద్ధి కోసం భక్తులు విరాళాలు అందజేసారు. సారంగాపూర్ మండలం మలక్ చించోలి గ్రామ వాస్తవ్యులు అయిన సున్నం శ్రీవిద్య, బ్రహ్మయ్య దంపతులు గురువారం రూ. 25 వేల విరాళం ఆలయ గురుస్వామి నర్సారెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఆలయ గురుస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## గుడుంబాను పూర్తి స్థాయిలో నివారించండి

### - ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

గుడుంబాను పూర్తి స్థాయిలో నివారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సూచించారు. గురువారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కల్తీ మద్యం తాగి అనేక మంది యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని, గుడుంబాను పూర్తి స్థాయిలో నివారించాలని అన్నారు. కల్తీ మద్యం అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరలో అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, వైస్ చైర్మన్ మజీద్, పీఏసిఎస్ చైర్మన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యంపై పోలీసుల దాడి

### - ఆరున్నర క్వింటాళ్లు పట్టివేత

**సిర్పూర్ (టి) మే 8, సూర్య మేజర్ న్యూస్:**

సిర్పూర్ (టి) మండలంలోని డోర్పల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకొన్నారు. ముందస్తు




సమాచారం మేరకు డోర్పల్లి గ్రామానికి చెందిన అనురాధ అనే మహిళ ఆరున్నర క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసి ఉంచినట్లు గుర్తించారు. ఘటన స్థలంలో బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు, సంబంధిత మహిళపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం. కమలాకర్ మాట్లాడుతూ, “పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) ద్వారా పంపిణీ అయ్యే రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు చెప్పావని హెచ్చరించారు.

## పాస్పోర్ట్ దొరికితే సమాచారం ఇవ్వండి

**కడెం,మే 8, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన బిరుదులు సురేష్ కు చెందిన పాస్ పోర్ట్ 2022 సంవత్సరంలో కడెం ప్రాజెక్ట్ కు భారీగా వరద రావడంతో అధికారులు ప్రజలను అప్రమత్తం చేసి ఎత్తు ప్రాంతానికి వెళ్లాలని సూచించారు. ఆక్రమమంలో తాము ఇంటి నుండి విలువైన పత్రాలను తీసుకువెళ్తున్న క్రమంలో ఎన్2463985 నంబరు గల పాస్ పోర్ట్ ను మార్గమధ్యలో కోల్పోవడం జరిగిందని బిరుదులు సురేష్ తెలిపారు. ఎవరికైనా నా పాస్ పోర్ట్ దొరికితే 9652932216 సెల్ నంబరును సంప్రదించి తెలపాలని కోరారు.

## ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలోని తాతమ్మ గుడి, విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బావాపూర్ గ్రామంలో బీరప్ప, కమరతి దేవతల మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీరప్ప ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంస్టాగ్రామ్ లో ఫేక్ ఐడి క్రియేట్ చేసిన వ్యక్తి అరెస్ట్.

**గుడిహత్నూర్: మే 7 సూర్య న్యూస్:** మండలానికి చెందిన ఓ మహిళ పేరుతో ఇంస్టాగ్రామ్ లో ఫేక్ ఐడి క్రియేట్ చేసి ఆమె పై వారి బంధువులకు ,మిత్రులకు చెడు ప్రచారాన్ని చేస్తున్న వ్యక్తిని షి టీం పోలీసులు పట్టుకొని అతనిపై కేసు నమోదు చేశామని ఏఎస్పి కాజల్ సింగ్ తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన తురత్ గోపాల్ ఓ మహిళపై ఇంస్టాగ్రామ్ లో ఫేక్ ఐడి క్రియేట్ చేసి మహిళ పరువు తీయడంతో పాటు ఆమెను వేధించడంతో ఆమె షి టీం కు ఫిర్యాదు చేయడంతో షి టిం బృందం నిందితుడిని సాంకేతిక ఆధారాలతో గుర్తించి అతనిని అదుపులో తీసుకొని గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల కింద అతని మీద కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. మహిళలు సోషల్ మీడియాలో కానీ బహిరంగ ప్రదేశాలలో గాని వేధింపులకు గురైతే వెంటనే షి టీం ను సంప్రదించాలన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందని ఏఎస్పీ కాజల్ సింగ్ తెలిపారు.

## మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి

### - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుల కొండు బానేష్

**బెల్లంపల్లి, మే 08, సూర్య మేజర్ న్యూస్:**

అనేక రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తుంటే వారితో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి ప్రకటించడం దుర్మార్గంగా ఉందని తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలంగాణ చత్తీస్గడ్ రాష్ట్రాల మధ్యలో గల కర్రెగుట్టల ప్రాంతంలో పక్షం రోజులుగా భారీగా వేలాదిమంది మిలటరీ దళాలు మోహరించి మరణ హెూమాన్ని సృష్టించడం అన్ని వర్గాల ప్రజలు మండిపడుతున్నారు. బిజెపి నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం కనీస మానవత్వాన్ని మరిచిపోయి ఇటీవలి కాలంలో మావోయిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలను, ఆదివాసీలను వందలాది మందిని కిరాతకంగా కాల్చి చంపడం, చిత్రహింసలకు గురి చేయడం మహా దారుణమని శాంత చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించినప్పటికీ రాజ్యాంగ ప్రకారం నడుచుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వ చట్టాన్ని తుంగలో తొక్కి మావోయిస్టులను భౌతికంగా నిర్మూలించే లక్ష్యంతో కాల్చి చంపే అధికారం వారికి ఎవరిచ్చారని అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, మానవతావాదులు, అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండించాలని బేషరతుగా మావోయిస్టులతో చర్చలు జరపాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని, ఇకనైనా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని, కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపేందుకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.




## గౌడన్నల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోంది

### - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.గురువారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడన్నలకు కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గౌడన్నల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. సబ్బండవర్గాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పాటు పడుతుందని అన్నారు.ఎన్నికలో ఇచ్చిన హామీని దశల వారిగా పరిష్కరీస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.. అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడన్నలతో,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ఎక్సైజ్ శాఖ అధికారులు,పడిగేల భూషణ్, మజీద్, దయానంద్,చిన్నం సత్యం,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

